17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
అనంతపురం | శ్రీ సత్యసాయి
ఆదివారం | 10 మార్చి 2024 | పేజీలు 10

మైనార్టీలంతా సురేంద్రబాబు

# వెంట నిలుస్తాం

- స్పష్టం చేసిన ముస్లిం మైనార్టీలు
- ముస్లింలతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన అమిలినేని సురేంద్రబాబు

- ఉత్సాహం నింపిన ఆయన ప్రసంగం
- ఆత్మీయ ఆలింగనం చేసి శుభాకాంక్షలు తెలిపిన అమిలినేని





**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** తామంతా ఆమిలినేని సురేంద్రబాబు వెంట నడిచేందుకు సంసిద్ధంగా ఉన్నామని ముస్లిం మైనారిటీలు స్పష్టం చేశారు. శనివారం ఆయన తన నివాసంలో ముస్లిం మైనార్టీలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మైనార్టీలను ప్రత్యేకంగా పలకరించారు. వారికి తన భరోసాను కల్పించారు. రంజాన్ మాసం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో గతంలో తాను ముస్లింలకు ముస్లిం మైనార్టీ మహిళలకు అందించిన సేవా కార్యక్రమాల గురించి వారితో ప్రధానంగా చర్చించారు. ముస్లిం మైనార్టీలకు తాను అండగా నిలుస్తానని వారి కుటుంబంలో తాను బడే భాయ్ గా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని శామీర్ భాయ్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా పలకరించారు. రానున్న ఎన్నికలలో ఉమ్మడి తెలుగుదేశం జనసేన పార్టీ అభ్యర్థిగా తాను నిలుస్తున్నానని తనకు నీ మద్దతు కావాలని అభ్యర్థించారు. దీంతో ముస్లిం మైనార్టీలు ఏకతాటిపైకి వచ్చి తమ సంపూర్ణ మద్దతును అందిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పలు అంశాలను ఆయనతో చర్చించారు. వారితో

02

## సిద్ధం సభతో ప్రతిపక్షాల

# గుండెల్లో గుబులు

- రాయదుర్గంలో సిద్ధం సభ భారీ సక్సెస్
- కార్యకర్తలు పార్టీ శ్రేణుల ఉత్సాహం
- కొత్త ఊపు నింపిన కార్యక్రమం
- రానున్న ఎన్నికలే లక్ష్యం అంటూ దిశా నిర్దేశం చేసిన రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
- ప్రత్యర్థుల గుండెల్లో గుబులు పుట్టించిన సిద్ధం సభ



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చిత్రంలో ఫయాజ్‌బాష



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** సిద్ధం సభా ప్రతిపక్ష పార్టీల గుండెల్లో గుబులు పుట్టించింది. రాయదుర్గం నియోజకవర్గ పరిధిలో శనివారం నిర్వహించిన సిద్ధం సభ అత్యంత విజయవంతంగా కొనసాగింది. పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానుల సమక్షంలో సభ సక్సెస్ గా నిలిచింది. వేల సంఖ్యలో అభిమానులు కార్యకర్తలు హాజరవ్వడంతో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. రానున్న ఎన్నికలే లక్ష్యంగా పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తూ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రసంగం వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. రానున్న ఎన్నికలే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పార్టీ విజయానికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్ష పార్టీల్లో సిద్ధం సభ వణుకు పుట్టించిందని మెట్టు అన్నారు. భారీ సంఖ్యలో హాజరైన నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు ప్రజలకు అయన కృతజ్ఞతలు తెలిపారు.

మిగతా 04 ▸▸



## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకీ సేవ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్న హెూబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ వేడుకగా, భాజా భజంత్రీల నడుమ భక్తిశ్రద్ధలతో సందడిగా నిర్వహించారు. ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు వేకువ జామునే స్వామి వారి మూలమూర్తికి

02



## పేదల ఇంటికి ఫయాజ్ బాషా సహకారం

- సొంత భూమిని పేదలకు ఇచ్చిన శ్రీమంతుడు
- ప్రజా సేవకు తన వంతు సహకారం
- మంత్రి చేతులమీదుగా ఇళ్ల పట్టాలు పంపిణీ
- ఫయాజ్ భాషా సేవలు ఆదర్శనీయం : పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**తాడిపత్రి, మేజర్ న్యూస్** పేదల గూటి కోసం వైకాపా రాష్ట్ర నాయకుడు ఫయాజ్ బాషా ట్రస్ట్ చైర్మన్ హిరాపురం ఫయాజ్ భాష తన సొంత భూమిని ఇల్లు లేని పేదలకు ఇంటి పట్టాలను రిజిస్ట్రేషన్ చేసి ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ప్రజా సేవే లక్ష్యంగా ఫయాజ్ భాష ముందుకు వెళ్తున్నారని ప్రజాసమస్యలు పరిష్కారం కోసం ఫయాజ్ బాషా ఎప్పుడు ముందుంటాడని పేద ప్రజల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు హీరాపూరం ఫయాజ్ భాషా ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్ బాషా చేపట్టారని అనడంలో ఎటువంటి సందేహం లేదు.

మిగతా 04 ▸▸

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు... 03
అల్ మేవ డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే, మేయర్ 04
వ్యవసాయ బోరు బావుల కేబుళ్ళు టార్గెట్..! 05
శంఖారావం సభను విజయవంతం చేయండి 08

# చట్టాలపై మహిళలు అవగాహన కలిగి ఉండాలి



## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నేటి సమాజంలో మహిళలపై అనేక రకాల దాడులు జరుగుతున్నాయని, వాటిని అరికట్ట దానికి మహిళలకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అన్నమ్మ మాదిగ తెలిపారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక మునిసిపల్ కార్పొరేషన్ వద్ద మహిళా కార్మికులకు స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు దిశ చట్టం, నిర్భయ చట్టం, ఆస్థి చట్టం, లింగ నిర్ధారణ నిరోధక చట్టం, అని అనేక రకాల చట్టాలు తీసుకువచ్చినా సమాజంలో మహిళలపై దాడులు మాత్రమ్ ఆగడం లేదు అని అన్నారు. దీనితో మహిళలు మానసికంగా అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇందుకు వారిలో అవగాహనే సరైనది అని, తాము మారుమూల ప్రాంతాల వరకు వెళ్లి మహిళలకు అనేక రకాల చట్టాలపై అవగాహన కల్పిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాకే రామతీర్థ, కే ఎస్ రాము, గితమ్మ, గంగమ్మ తదితరుల పాల్గొన్నారు.

# మహిళలలో చైతన్యం రావాలి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** మహిళలలో చైతన్యం వచ్చినప్పుడే ఏ సమస్యనైనా పరిష్కరించు కోగలుగు తామని సునీత పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరిం చుకొని అనంతసాగర్ కాలనీలో పేద మహిళలకు ముడి సరుకులను గాజులను పంపిణీ చేశారు. ముందుగా కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకా ంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ మహిళల కోసం కొత్తగా కృపా కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్ ప్రారంభిస్తున్నామని త్వరలోనే వాటి ద్వారా మరిన్ని సేవలు చేస్తామ న్నారు. సమాజంలో నేటికీ మహిళలు వివక్షతకు లోను అవుతున్నారు. కారణం విద్యను అభ్యసించకపోవడం వల్ల, చట్టాలపై అవగాహన లేకపోవడం వల్ల, పిరికితనం ద్వారా విషయంలోనూ వెనకడుగు వేస్తున్నారు అన్నారు. ఇటీవల అనంతసాగర్ కాలనీలో దాదాపు నీరు సమస్య రావడంతో మున్సిపల్ కార్యాలయం వద్ద మహిళల కోసం ధర్నా చేయడం జరిగిందన్నారు. మహిళా దినోత్సవం రోజు మహిళలకు మా శక్తి కొలది, దాత వెంకటనారాయణ సహకారం తో సరుకులను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. దాతలు సహకరిస్తే మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. 9959168461 కు సంప్రదించవచ్చు అన్నారు. కార్యక్రమంలో లక్ష్మీదేవి, అంజనమ్మ, సరళ, ముకుందా, విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని పలు దేవాలయాలు "హర హర మహాదేవ"అంటూ శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పట్టణంలోని కొన్ని దేవాలయాలలో శివపార్వతుల కళ్యాణోత్సవ మును భక్తాదుల నడుమ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు అత్యంత వైభవంగా వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ నిర్వహించిన వైనం భక్తాదులను మంత్రముగ్ధుల్ని చేసింది. ప్రతి దేవాలయాన్ని భక్తాదులు ఆలయ కమిటీ వారు వివిధ పూలమాలలతో, టెంకాయ పట్టలతో, మామిడాకులతో అలంకరించిన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. "ఓంకార నాదం.. వందే శివం శంకరం" అన్న శబ్దం దేవాలయాల్లో హోరెత్తించాయి. మహాశివరాత్రి ని పురస్కరించుకొని శుక్రవారం భక్తాదులు పూజలు చేసి, శుక్రవారం రోజు అంతా జాగరణ చేసి శనివారం ఉదయమే ఆలయాలకు వెళ్లి తమ పూజలతో తమ మొ క్కుబడులను భక్తాదులు తీర్చుకున్నారు. తెల్లవారుజామున నుంచి రాత్రి వరకు ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ వారు అర్చకులు కొనసాగించడం జరిగింది. శివానగర్లోని శివాలయములో రథోత్సవం, త్రిలింగేశ్వర స్వామి ఆలయంలో పుష్పాభిషేకం, కొత్తపేట శివాలయములో విశేషాలంకరణ, మాధవ నగర్ లోని శివాలయం, కే పి టి వీధిలోని వాసవి దేవాలయం, చెరువు కట్ట వద్ద గల శివాలయాలు లో భక్తాదుల తాకడి అధికమైంది. తదుపరి వన్ టౌన్ టూ టౌన్ పోలీసులు అన్ని దేవాలయాల వద్ద బందోబస్తును నిర్వహించి భక్తాదులకు సహకరించారు. గత సంవత్సరము కన్నా ఈ సంవత్సరం శివాలయాలు భక్తాదుల తాకడితో అధిక సంఖ్యలో జరిగిందని అర్చకులు, భక్తాదులు తెలిపారు. ఏ దేవాలయం చూసినా స్వామి దర్శనానికి భక్తాదులు బారులు తీరారు. శివోహం అన్న శబ్దంతో భక్తి శ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలు రెండు రోజులుగా ఘనంగా ముగిసాయి.

# కన్నుల పండువగా బుగ్గ సంగమేశ్వర రథోత్సవం

**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండల పరిధిలోని బుగ్గ సంగమేశ్వర దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా స్వామివారికి తెల్లవారుజామున అభిషేకాలు నిర్వహించి అనంతరం పూల మాలలతో స్వామి వారిని సర్వ సుందరంగా అలంకరించి భక్తాదులకు దర్శన భాగ్యం కల్పించారు. సాయంకాలం రథోత్సవం పైన ఉత్సవ మూర్తులను కొలువ తీర్చి వేలాదిమంది భక్తాదులు హర హర మహాదేవ అంటూ రథ ఉత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో బుగ్గ సంగమేశ్వర దేవాలయం ఈవో అంగ దల కృష్ణయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ నైరుతిరెడ్డి, అర్చకులు మంజునాథ్ స్వామి, సంపత్ స్వామి, హరి స్వామిచ అనిమిరెడ్డి, కమిటీ సభ్యులు, కసాపురం ఎస్ఐ దుగ్గిరెడ్డి సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మైనార్టీలంతా సురేంద్రబాబు వెంట నిలుస్తాం

మొదటి పేజీ తరువాయి



చర్చించిన ప్రతి అంశాన్ని పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. తెలుగు దేశం పార్టీ విజయానికి మైనార్టీలు గోల్డ్ స్మిత్ వర్కర్లు ముందుండి నడిపి విజయాన్ని అందిస్తామని వారు తెలియజేశారు.సురేంద్రబాబు కలిసిన వారిలో షమీర్ తో పాటు జిలాన్, అన్వర్, కిట్టుగాళ్ల రామాంజనేయులు, నబి రసూల్ (గోల్డ్ స్మిత్), సాయినాథ్ (చేనేత నాయకుడు) తదితరులు ఉన్నారు.

# శ్రీ మకర లింగేశ్వరుని ఆశీర్వాదం తీసుకున్న వాసగిరి మణికంఠ



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం వాల్మీకి నగర్, కసాపురం రోడ్డు, రైల్వే బ్రిడ్జి దగ్గర గల శ్రీ మకర లింగేశ్వర స్వామి దేవాలయం పునర్ నిర్వహణ సందర్భంగా ఆలయ పూజారి తేజ స్వామి మరియు వాల్మీకి నగర్ యువత, రాడ్ బెండర్స్ యూనియన్ మరియు బేల్దారి మేస్త్రి యూనియన్ వారి ఆత్మీయ ఆహ్వానం మేరకు స్వామివారిని దర్శించుకుని, మహాశివరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ పాల్గోన్నారు. అనంతరం వాల్మీకి నగర్ యువత జనసేన నాయకులను ఘనంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు పవర్ శేఖర్, ఎస్ కృష్ణ సీనియర్ నాయకులు కసాపురం నందా, సుబ్బయ్య, ఆటో రామకృష్ణ, కత్తుల వీధి అంజి, అఖిల్ రాయల్, అనిల్ కుమార్, మంజునాథ్, పరశు, సూరి, రానా మరియు వాల్మీకి నగర్ యువత, పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# గుజిరి షాప్‌లో అగ్ని ప్రమాదం

## అలుముకున్న దట్టమైన పొగలు

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి మండల కేంద్రంలోని విశ్వనాథరెడ్డి ఇంటి ప్రక్కన రహదారిలో ఉన్న గుజిరి షాప్‌లో మిగిలిపోయిన వస్తువులకు నిప్పు అంటిం చడంతో దట్టమైన పొగలు అల్లుకున్నాయి. ఈ పొగ రావడం వల్ల దుకాణదారులు చుట్టుపక్కల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అలాగే గ్రామంలో జనావా సాల మధ్య అనేక గుజిరి షాపులు వెలిశాయని, వాటి నిర్వాహకులు విద్యుత్ వైర్లు ఇలా అనేక వస్తువులను అక్కడే కాల్చడంతో వాటి ద్వారా వచ్చే పొగ పీల్చడంతో శ్వాసకోశ సంబంధ వ్యాధులతో ఇబ్బంది పడుతు న్నామని చుట్టుపక్కల ప్రజలు వాపోతున్నారు. అధికారులు గుజిరి యజమానులకు తగు జాగ్రత్తలు సూచించాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకీ సేవ

మొదటి పేజీ తరువాయి

విశేష పూజలు జరిపారు. నరసింహ స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి వారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిలో కొలువు తీర్చారు. విశేష పూజలు జరిపి తదుపరి మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి వారి ఉత్సవమూర్తులను ఆలయము చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. తదనంతరం స్వామివారికి ప్రాకారోత్సవం నిర్వహించి ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖమండపం వద్ద కొలువు తీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్తజనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# ముగిసిన కళ్యాణోత్సవ వేడుకలు

## - శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కదిరి గేటు వద్ద సంజయ్ నగర్‌లో గల శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఈ నెల 8వ తేదీ 9వ తేదీలలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి సమేత గోవింద మాంబ కళ్యాణో త్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మొదటి రోజు స్వామివారికి సుప్రభాత సేవ మహా అభిషేకము అలంకరణతో పాటు కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి సమేత గోవిందమాంబ కళ్యాణోత్సవ వేడుకలు దాతలు, భక్తాదులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ అర్చకులు నిర్వహించారు. తదుపరి చివరి రోజు శనివారం ఉదయం ఏడు గంటలకే స్వామివారికి విశేష పూజలతోపాటు గ్రామోత్సవ కార్యక్రమాన్ని కమిటీ వారు అత్యంత వైభవంగా నిర్వహించారు. వందలాదిమంది భక్తాదులచే పట్టణంలోని నాగుల కట్ట వీధి, సీతారాముల వీధి, పాగాల బాలప్ప సత్రం వీధి, పోతులయ్య స్వామి వీధి, వివేకానంద వీధుల గుండా గ్రామోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కుంకుమార్చన పూజలో భాగంగా మహిళలు కూడా అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. తదుపరి మహాశివరాత్రి పర్వదినములు కూడా విశేష పూజలతో పాటు, భక్తాదులకు కమిటీ దర్శనం ఏర్పాటు కూడా కల్పించారు. అనంతరం అర్చకులు మాట్లాడుతూ శివపార్వతుల అనుగ్రహమున వీరబ్రహ్మేంద్రస్వామి జన్మించారని, భువిలో జనులకు కుల,మత భేదములు వీడి, మనుషులు అందరూ ఒక్కటే అనే తత్వ బోధన, ప్రవచనములు, పండిత పామరులకు సమస్త నాదిశులకు తెలియపరచడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా రాబోవు తరముల వారికి కాలజ్ఞానం ఎలా ఉండునో తెలియజేసిన కారణజన్ముడు పోతులూరి వీర బ్రహ్మయ్య స్వామి అని తెలిపారు. శివుని ఆధ్యమేరకు క్రీస్తుశకం 1594 సంవత్సరములు బొందితో సమాధికి చేరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులతో పాటు వందలాదిమంది భక్తాదురు ఈ రెండు రోజుల కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# తాగునీటి సమస్యను పరిష్కరించండి

## ఎర్రనేలవీధి వాసులు

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం పట్టణంలోని ఎర్రనేల వీధికి చెందిన పలువురు తమ ప్రాంతంలో త్రాగునీటికి చాలా రకాలుగా ఇబ్బంది పడుతూ తీవ్ర సమస్యను ఎదుర్కొంటున్నామని తమకు త్రాగునీటి సమస్య తీర్చాలని పలువురు ఎర్రనేల వీధికి చెందిన ప్రజలు కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబుకు దృష్టికి తీసుకెళ్లి తమ సమస్యకు పరిష్కారం చూపవలసిందిగా సురేంద్రబాబును వేడుకున్నారు. అయితే వెంటనే స్పందించిన సురేంద్రబాబు బోరును ఏర్పాటు చేసే విధంగా తగు చర్యలు తీసుకొని వెంటనే బోర్వెల్ వాహనాన్ని ఎర్రనల వీధికి పంపించి బోర్ వేసే విధంగా ఏర్పాట్లు చేసినప్పటికీ ఇది గమనించిన నిగా ఉంచిన వైయస్సార్ పార్టీ నాయకులు కళ్యాణదుర్గం మున్సిపల్ వైస్ చైర్మన్ పని రాజకీయ దురుద్దేశంతో ఏదో కారణంతో పోలీసులకు ఫిర్యాదు చేసి బోర్ బండిని అడ్డుకోవడం దారుణమని కాలనీవాసులు తీవ్రంగా మండిపడుతున్నారు. కనీసం కేవలం ఎండల ప్రభావంతో తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న సమయంలో కూడా ఇటువంటి దారుణమైన రాజకీయాలు చేయడం దుర్మార్గమని ఇది ఎంత మాత్రం సమంజసం కాదని కాలినివాసులు కాలనీవాసులు తీవ్రంగా మండిపడుతున్నారు. ఇది కేవలం రాజకీయ దురుద్దేశంతో ప్రజల ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఆమిలినేని సురేంద్రబాబు పై రాజకీయ దురుద్దేశంతో ఈ బోరుబావుని వేసే విధంగా చర్యలు తీసుకున్నప్పటికీ రాజకీయ కోణంలో అడ్డుకోవడం దారుణమని ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులు పట్టణ ప్రజలు పత్రికా ముఖంగా హెచ్చరిస్తున్నారు.

# నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

## రోటరీ క్లబ్బు అధ్యక్షులు బి. జయసింహ, కార్యదర్శి డి. నాగభూషణ, ట్రెజరర్ వై.సుదర్శన్ గుప్తా




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం (10/3/2024) ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు బి. జయసింహ, కార్యదర్శి డి. నాగభూషణ, కోశాధికారి వై. సుదర్శన్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సాంస్కృతిక మండలి లో రోటరీ క్లబ్బు శిబిరం కరపత్రాలను ఇటీవలే విడుదల చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఇప్పటివరకు మా రోటరీ క్లబ్ తరఫున దాదాపుగా 32,500 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించామని తెలిపారు. కంటి ఆపరేషన్లకు వచ్చు రోగులు తమ వెంట ఆధార్ కార్డు లేదా రేషన్ కార్డ లేదా ఓటర్ కార్డు, రెండు జిరాక్స్ కాపీలు, ఫోటోలు మూడు, ఫోన్ నెంబర్తో గల చిరునామాతో రావాలని తెలిపారు. ఈ శిబిరంలో ఆపరేషన్కు ఎంపికైన వారికి ఉచిత ఆపరేషన్తో పాటు ఉచితంగా అద్దాలు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో ఏ ఒక్కరూ కూడా ఒక్క రూపాయి కూడా చెల్లించవలసిన అవసరం లేదని తెలిపారు. వైద్య చికిత్సలతో పాటు కంటి ఆపరేషన్లు కంటి అద్దాలు పూర్తిగా ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరం రోటరీ క్లబ్- శంకరా కంటి ఆసుపత్రి- బెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ- అనంతపురం జిల్లా వారి సహకారంతో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు ఎం. నారాయణమ్మ అండ్ కీర్తిశేషులు చిన్న నారాయణ జ్ఞాపకార్థం వీరి కోడళ్ళు, కుమారులు పార్వతమ్మ అండ్ రామాంజనేయులు యశోద, అశోక్ కుమార్, మనవరాలు మోక్షజ్ఞ వ్యవహరిస్తున్నారని తెలిపారు. కావున ఈ ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరమును పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# సన్మాన కార్యక్రమం



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సిరుగుప్ప వెంకటేష్ ఆర్య వైశ్యులు సంఘం అభి వృద్ధి కై పర్యటనలో భాగంగా నల్లచెరువు కి విచ్చేశారు. శ్రీ సత్య సాయి జిల్లా పొలిటికల్ వైస్ చైర్మన్ కరే రవిశం కర్ మర్యాద పూర్వ కంగా స్వాగతం పలికి స్వాగతం పలికారు. దుశ్యాలువలు కప్పి, పుష్ప గుచ్చం అందజేశారు. సర్పంచ్ హర్ష వర్ధన్ నాయుడు చేతులు మీదుగా సన్మానం నిర్వహిం చారు. ఆయన మాట్లా డుతూ ఆర్య వైశ్యుల కు రాజకీయ పరంగా సముచిత స్థానం కల్పించాలని, ఆర్య వైశ్యులు సంఘం అభివృద్ధి కి కృషి చేస్తామన్నారు. కార్య క్రమంలో పెరకం సుకు మార్ తదితర ఆర్య వైశ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

## ఇద్దరి పరిస్థితి విషమం



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల పరిధిలోని కోనపులపాడు గ్రామం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. వివరాల్లోకి వెళితే యాడికి మండల కేంద్రానికి చెందిన బోయ రాజా తలారి రంగనాయకులు శనివారం కోన క్షేత్రంలో జరుగుతున్న రథోత్సవానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఉప్పలపాడు గ్రామానికి చెందిన యువకుడు మద్యం సేవించి రోడ్డు క్రాస్ వద్ద అతివేగంతో వచ్చి ఢీకొనడంతో రెండు ద్విచక్ర వాహనాలు నుజ్జు అవ్వడం ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. రాజా రంగనాయకులకు చికిత్స నిమిత్తం యాడికి ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం అనంతపూర్ కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నట్లు వారు తెలిపారు. ముఖ్యంగా యువకుల తల్లిదండ్రులు పిల్లల్ని మందలించాలని వారికి ఇష్టం వచ్చినట్లుగా వాహనాలు కొనడం మద్యం సేవించడం వాహనాలు నడపడం వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని అలా జరగకుండా బాధ్యత తల్లిదండ్రుల పైన ఇంతనం ఎంతైనా ఉందన్నారు. చిన్న వయసులోనే వాహనాలు కొనడం వల్ల వారు మద్యం అలవాటు పడడం వల్ల ఇలా రోడ్డు ప్రమాదాలు గురి కావడం ఇంటిలో ఉన్న వారంతా బాధపడవలసిన సంఘటన జరుగుతుందని సీఎం నాగార్జున రెడ్డి తెలిపారు. ఇంట్లో తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇచ్చే సమయంలో కొద్దిగా మెలకులు ఉంటే ఇలాంటి సంఘటనలో పునరావృతం కాదని సిఐ తెలిపారు.

# నేడే గంగవరం గ్రామంలో ఇంటింటికి విశ్వన్న కార్యక్రమం

## పాల్గొననున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శీర్పి గ్రామంలో ఉదయం 9గంటలకు వైఎస్ఆర్ చేయూ త కార్యక్రమం, మధ్యాహ్నం మూడు గంటలకు దుద్దేకుంట గ్రామంలో ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమం, అలాగే మూడు గంటల నుండి గంగవరం గ్రామంలో ఇంటింటికి విశ్వన్న కార్యక్రమం నిర్వహించబడునని మండల కన్వీనర్ మచ్చన్న, ఎంపీపీ పెద్దన్న, జడ్పిటిసి మమత త్రిలోక్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ శ్రీనివాసులు సింగల్ విండో అధ్యక్షులు శివలింగప్ప, శ్రీనివాసులు, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ నాగిరెడ్డి తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి పాల్గొని నిర్వహిస్తారని కావున వైస్ ఎంపీపీ లు ఎంపీటీసీలు సర్పంచులు మహిళ సంఘం అధ్యక్షులు, సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని నాయకులు తెలిపారు.

# సాయి చరణ్ జ్ఞాపకార్థం క్రికెట్ పోటీలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణానికి చెందిన ఇంటర్ విద్యార్థి సాయి చరణ్ జ్ఞాపకార్థం ఆయన మిత్ర బృందం క్రికెట్ పోటీలు నిర్వహించారు. శనివారం పోలీసు క్రీడా మైదానంలో క్రికెట్ పోటీలు జరిపారు. గత ఆదివారం పెన్నహెూబిలం సమీపాన పెన్నా నదిలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు వెళ్లి గల్లంతై మృతి చెందిన ఘటన విధితమే. విద్యార్థి సాయి చరణ్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ మృతుని మిత్ర బృందం క్రికెట్ పోటీలు జరుపుతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా దివంగత సాయిచరణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మృతుడు సాయి చరణ్ మిత్రులు పాల్గొన్నారు.

# ఒంటిపూట బడులు నిర్వహించాలి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఏపీలో ఎండలు మండిపోతున్నాయని, ఒంటిపూట స్కూళ్లపై ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు గుజ్జల శివయ్య, ప్రధాన కార్యదర్శి డెగావత్ రవీంద్రనాథ్ శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉందని, విద్యార్థులు వడదెబ్బ బారిన పడే అవకాశం ఉందని, ఈనెల 11 నుంచి ఒంటిపూట బడులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణలో మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం కూడా విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని త్వరగా నిర్ణయం తీసుకోవాలని వారు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఎస్టీలకు అధికంగా ఎమ్మెల్యే స్థానాలు కేటాయించాలి



**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు గిరిజనులకు ఎక్కువగా ఎమ్మెల్యేల స్థానాలు కేటాయిం చాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు రాంప్రసాద్ నాయ క్ డిమాండ్ చేశారు. గిరిజనులను గిరి పార్టీలు ఓటు బ్యాంకింగ్ గానే వాడుకుంటున్నాయని గిరిజనులకు సైతం ఎక్కువ మంది చట్ట సభలకు ఎన్నికయ్యేలా పార్టీలు కల్పిస్తే.. గిరిజ నులు అభివృద్ధి చెందు తారని పేర్కొన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం తండాలను పంచాయతీల ఏర్పాటు చేసింది ఈ పంచాయతీలకు విధులకు కేటాయిం చాలని డిమాండ్ చేశారు.





# నాలుగు రోడ్ల మధ్యలో గుంత తవ్వి వదిలారు

## ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర హురలి తిప్పేస్వామి ఇంటిముందు గల కొళాయి వాలు పంచాయతీ సిబ్బంది గుంత త్రవ్వి వాలుని బిగించారు. దానికి మూత పెట్టడం దాదాపు సంవత్సరాల గడుస్తున్న వదిలేశారు. ఈ గుంతకు నాలుగు పక్కల రోడ్డు ఉండడం వలన ద్విచక్ర వాహనదారులు, పాదచారులు రద్దీగా ఉండే ప్రదేశం కావడం అవడం వలన రోడ్డు మధ్యలో ఉండటం వలన అటు ఇటు పోయే పాదచారులు చాలామంది గుంతలో పడి కాల్లు విరిగి కొట్టుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. దీని ఇలాగే వదిలేస్తే ముందు ముందు చాలా ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని ఈ వాళ్లు గుంతకు డోరు బిగించే నాధుడే కరువయ్యాడని స్థానికుల వాపోయారు. పంచాయతీ అధికారులు కొళాయి నీళ్లు వదిలే వాలు కోసం త్రవ్విన ఈ గుంతను మూతను ఏర్పాటు చేయకుండా వదిలి వేయడం వలన ప్రమాదాలు నిత్యం జరుగుతూ ఉన్నాయి. కావున మేజర్ పంచాయతీ అధికారులు ఇప్పటికైనా స్పందించి కులాయి గుంతపై డోర్ ను ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

## తెదేపా శ్రేణులు, జన సైనికులు
# శంఖారావం సభకు తరలి రండి

### ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణ శివారు అనంతపురం బళ్లారి జాతీయ రహదారి పెట్రోల్ బంక్ పక్కన నేడు జరగనున్న తెదేపా శంఖారావం సభకు తెదేపా శ్రేణులు, జన సైనికులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. శనివారం ఎమ్మెల్యే కేశవ్ మాట్లాడుతూ శంఖారావం కార్యక్రమానికి తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి తెదేపా నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, తెదేపా కుటుంబ సభ్యులు, క్లస్టర్, యూనిట్, భూత్ ఇన్చార్జులు, సాధికార సారథులు హాజరుకావాలని కోరారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెదేపా, భాజాపా జనసేన కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీల శ్రేణులకు నారా లోకేష్ దిశా నిర్దేశం చేయనున్నట్లు కేశవ్ తెలిపారు.

# ముస్లింల వినూత్న నిరసన



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ జిల్లా పరిషత్ నందు అంబేడ్కర్ విగ్రహం దగర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐ ఎం ఎం మహబూబ్ బాషా ఆధ్వర్యంలో తలక్రిందులుగా వినూత్న నిరసన రాజకీయ పార్టీలకు నమ్ముకొని ముస్లిం మైనార్టీలు ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి రాత్రలు పగలు పార్టీ కోసం ఎంతో కష్టపడ్డారు మా జాతికి ఏదో అవకాశం వస్తుందని మా జాతి సోదరులను అంత ఇంతో అభివృద్ధి చేయగలమని ఆశతో ఎదురు చూస్తున్న రు రాజకీయ పార్టీ నాయకులు చెప్పేదొకటి చేసేదొకటి ఇప్పటికే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు ఏడూ మంది అభ్యర్థులను టికెట్లు కేటాయించారు టిడిపి పార్టీ మాత్రం ఒక సిటీ కేటాయించారు మైనార్టీలను పెద్దపీట వేస్తాం అని చంద్రబాబు నాయుడు గారు చెప్పారు ఇప్పుడు సీట్ల పంపకాల్లో ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అనంతపురం అర్బన్ నగరంలో 70 వేల మంది ముస్లింలు మా సమస్యలపై మాట్లాడాలంటే మైనార్టీ నాయకులను చట్టసభల లోకి పంపాలి అప్పుడే మా సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది జిల్లాలో అనంతపురం పార్లమెంట్ల కలిపితే మూడు లక్షల మంది ఉన్నారు ఈ విషయం కూడా రాజకీయ పార్టీకి నాయకులకు తెలుసు తెలిసి కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు మాకు న్యాయం చేయాలి లేని పక్షంలో ఇంకా ఈ కార్యక్రమంలో ఉధృతం చేస్తాం. రేపు పారడైజ్ ఫంక్షన్ హాల్ నందు నగరంలోని మసీదులో పనిచేస్తున్న పేష్ ఇమామ్ లుముత్తు వల్లిలు భవిష్యత్ కార్యాచరణ కోసం సమావేశం ఏర్పాటు చేస్తున్నాము. ఈ కార్యక్రమములో ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసి గాని కుల్లాయప్ప ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జేఏసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గోగుల మూర్తి ఏపీ హెల్పింగ్ హ్యాండ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు షబ్బీర్ టిప్పు సుల్తాన్ అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాకీర్ అమ్మ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్షావలి వైస్ ప్రెసిడెంట్ ముక్తి యార్ షోకాత్ ఖాన్ జాంగిర్ నజీర్ ప్రజాబలం భాష శిక్షావలి వన్నూరు భాష రహమతుల్లా గౌస్ నూర్ మొహమ్మద్ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం కళ్యాణం...

### అంగరంగ వైభవంగా శివపార్వతుల వివాహం
### కోన క్షేత్రం కనుల పండువ1గా రథోత్సవం



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండలంలో అత్యంత వైభవంగా కమనీయంగా కళ్యాణం శివపార్వతుల వివాహం అంగరంగ వైభవంగా సాగింది. వివిధ శివాలయాల్లో శనివారం శివపార్వతుల కల్యాణోత్సవం కనుల పండుగగా సాగింది. కళ్యాణం వైభోగం అంటే ఇదేనేమో మండల పరిధిలోని అత్యంత పురాతనమైన కోన క్షేత్రంలో శివపార్వతుల కళ్యాణం ఉత్సాహభరితమైన వేద పండితుల మంత్రోచారాల నడుమ కళ్యాణం సాగింది. కోనలో శుక్రవారం నుంచి హెూమ కార్యక్రమాలు నిర్వహిస్తూ తెల్లవారుజామున 3 గంటల సమయంలో శివపార్వతుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం శనివారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఉత్సవమమూర్తులని వ్రతంలో ఉంచి ఓం నమశ్శివాయ అంటూ భక్తులు పెద్ద ఎత్తున రథాన్ని ముందుకు లాగి ఉత్సవాన్ని సాగించారు. అలాగే యాడికి మండల కేంద్రంలోని భోగ నాగలింగేశ్వర స్వామి భైరవ కొండపై వెలసిన శివాలయంలో పాటు వివిధ ఆలయాల్లో అభిషేక అర్చనలు భక్తులు నిర్వహించారు. అనంతరం స్వామి వారి కళ్యాణం కమనీయంగా సాగడంతో పాటు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ నాగార్జున రెడ్డి భారీ ఎత్తున పోలీసు బందోబస్తు నిర్వహించారు.



## సిద్ధం సభతో ప్రతిపక్షాల
# గుండెల్లో గుబులు

మొదటి పేజీ తరువాయి

ఇదేస్ఫూర్తిని రాబోయేఎన్నికల్లో కొనసాగిస్తూ నియోజకవర్గంలో పార్టీని మరింత తిరుగులేనిశక్తిగా నిలబెట్టాలని కోరారు.రాయదుర్గం పట్టణంలో వైఎస్ఆర్సిపి నియోజకవర్గ స్థాయి సిద్ధం సభకు భారీ ఎత్తున తరలి రావడంతో టిడిపి నాయకుల గుండెల్లో గుబులు పట్టుకుంది. వైఎస్ఆర్సిపి నాయకుల ఆశించిన స్థాయి కన్నా రెట్టింపు స్థాయిలో జనం స్వచ్ఛందంగా తరలిరావడంతో ప్రత్యర్థులకు నిద్ర పట్టడం లేదు. పేదలకు, పెత్తందారులకు త్వరలో జరిగే ఎన్నికల సమరంలో వైయస్సార్సీపి విజయ దుందిబి మోగించడం ఖాయమని స్పష్టమైనది. వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు, పార్టీ శ్రేణులు పార్టీ విజయం కోసం సైనికుల్లా పనిచేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దిశ నిర్దేశం చేశారు. వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి, ఎంపీ అభ్యర్థి మాల గుండ్ల శంకర్ నారాయణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి పతనం అవ్వడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ,ఎంపీటీసీలు, ఎంపీపీలు, మండల కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు కౌన్సిలర్లు మాజీ సర్పంచులు. మాజీ ఎంపీటీసీలు, పార్టీ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# పేదల ఇంటికి ఫయాజ్ బాషా సహకారం

మొదటి పేజీ తరువాయి



మానవునికి నిత్యం జీవించడానికి కూడు గూడు అవసరం పట్టణంలోని పేదలు సొంతగూడు లేక బాడిగ ఇంటిలో జీవనం సాగిస్తూ బాడిగలు కట్టలేక కుటుంబాల పోషణ భారమై ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ప్రజలను గుర్తించి వారి సమస్య పరిష్కారం కోసం ముందడుగు వేసింది ఫయాజ్ భాషా ట్రస్ట్. ఇందులో భాగంగానే పేదలకు సొంతగూడు కల్పించాలని మరో సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఫయాజ్ భాష. ఆయన తన సొంత భూమిని సొంత ఖర్చులతో పేదలకు 240 ఇళ్ల పట్టాలు రిజిస్ట్రేషన్ ప్రక్రియను సైతం పూర్తిచేసి అనంతపురం జిల్లా ఇన్చార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తో కలసి ఇంటి పట్టాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఫయాజ్ భాష పేదల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలుచేపట్టారు. ఆయన ఫయాజ్ భాషా ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు. ప్రతి ఒక్కరు ఆయనను మనస్ఫూర్తిగా అభినందించాలని అన్నారు. ఫయాజ్ భాష ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ పేదల పక్షాన మా సేవలు ఎప్పటికీ అందుబాటులో ఉంటాయని పేదల కోసం రక్త పరీక్ష కేంద్రం, టీబీ రోగులకు పౌష్టికాహారం, క్యాన్సర్ బాధితులకు ఆర్థిక సాయం అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. మున్ముందు పేదలకు ఫయాజ్ భాషా ట్రస్ట్ అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వక్ బోర్డు సభ్యులు, ముస్లిం మత పెద్దలు, ఫయాజ్ భాషా ట్రస్ట్ సభ్యులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అల్ మేవ డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే, మేయర్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆల్ మే వా) 2024 సంవత్సరము సంబంధించి ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన డైరీని మేయర్ వసీం సలీం తన క్యాంపు కార్యాలయంలో శనివారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను తమ ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నడు లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మైనార్టీ వర్గానికి పెద్దపీట వేశారని, ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీలు, జడ్పీ చైర్మన్, మున్సిపల్ మేయర్ తదితర పదవులను కల్పించి ముస్లిం సమాజం అభివృద్ధికి ఎంతగానో దోహద పడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆల్ మెవ జిల్లా అధ్యక్షులు శిక్షావలి ప్రధాన కార్యదర్శి ఫరూక్, సహా అధ్యక్షులు ఫక్రుద్దీన్, జిలాన్ దౌలా, మహబూబ్ బాషా అన్వర్, రసూల్, మక్బూల్, అష్రఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# మేమున్నాము.. ధైర్యంగా ఓటు వినియోగించుకోండి - పోలీస్ కవాతు



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలో శనివారం సీఐ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ కవాత్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రజల్లో ఆత్మస్థైర్యం నింపడం కోసం పోలీస్ కవాతు నిర్వహించినట్లు సిఐ తెలిపారు. జరగబోవు ఎన్నికల్లో ప్రజలు ధైర్యంగా ముందుకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎలాంటి ఎలాంటి భయభ్రాంతులకు లోన్ కావాల్సిన అవసరం లేదని అందుకు పోలీసులు అండగా ఉంటారని ప్రజలు ధైర్యంగా ఓటు వినియోగించుకోవాలన్నారు. ముఖ్యంగా డబ్బుకు మద్యానికి లొంగవద్దని ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి వారి అమూల్యమైన ఓటును వినియోగించుకోవాలని సిఐ నాగార్జున రెడ్డి తెలిపారు.

# గెలిపించండి... సమస్యలను పరిష్కరిస్తాం

### 20మంది పార్టీలో చేరిక : జేసి అస్మిత రెడ్డి



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని నారాయణస్వామి కాలనీ, ఆంజనేయస్వామి కాలనీలో శనివారం తాడిపత్రి ఇంచార్జ్ జేసీ అస్మిత్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటింటికి తిరుగుతూ అమ్మ సైకిల్ గుర్తుకు ఓటు వేయండి, గెలిచిన వెంటనే సమస్యల పరిష్కారం చేస్తామని మహిళలకు హామీ ఇచ్చారు. జగన్ చేయని పనులు మేము చేస్తామని అభివృద్ధి చూపిస్తామని ఆయన అన్నారు. ఆంజనేయస్వామి కాలనీకి చెందిన 20మంది వైసీపీ నుంచి టిడిపి కండువాను కప్పుకున్నారు. వారిని జేసీ అస్మిత్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నెంబర్ వన్ కాంటాక్ట్ గోపాల్ రెడ్డి, మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, ఈపీ ఫైబర్ నెట్వర్క్ ఇన్చార్జ్ అలవకుండా చందు, తాండ్ర విక్రమ్, మధురాజు, సఫారీ, రాహుల్, ఫిరోజ్ బాషా, పెయింటర్ విజయ్, రాజశేఖర్ నాయుడు, ఫామ్ శెట్టి గోపి, దడియాల ఆదినారాయణతో పాటు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## 659 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం జనరల్ కోర్సులు, ఒకేషనల్ కోర్సులకు శనివారం జరిగిన సబ్జెక్టు పరీక్షల్లో మొత్తం 659 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని జిల్లా ఇంటర్మీడియెట్ పరీక్షల విభాగం కన్వీనర్, జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి యం.వెంకటరమణ నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మ్యాథ్స్, జువాలజీ, హిస్టరీ పేపర్ పరీక్షకు 19642 మంది విద్యార్థులకు గాను 19,097 మంది విద్యార్థులు హాజరయ్యారని, 543 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని, ఒకేషనల్ విద్యార్థులు 2188 మంది విద్యార్థులకు గాను 2072 మంది విద్యార్థులు హాజరయ్యారని, 116 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. శ్రీవికాస్ జూనియర్ కళాశాలలో మాల్ ప్రాక్టిస్‌కు పాల్పడిన ఇద్దరు విద్యార్థులు డీబార్ చేసినట్లు ఆయన తెలిపారు. కన్వీనర్ 3 పరీక్ష కేంద్రాలను, డిఈసీ సభ్యులు 5 పరీక్షా కేంద్రాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ 8 పరీక్ష కేంద్రాలను, సిట్టింగ్ స్క్వాడ్ 4 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసినట్లు వెంకరమణ నాయక్ తెలిపారు.

## విద్యార్థి దశ నుండి సామాజిక సేవను అలవర్చుకోవాలి

**– ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డా. ఏసీఆర్ దివాకర్‌రెడ్డి**



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : విద్యార్థి దశ నుండి ప్రతి ఒక్కరు సామా జిక సేవను, వ్యక్తిత్వ వికాసంను పెం పొందించుకుని దేశాభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డా.ఏసీఆర్ దివాకర్‌రెడ్డి పిలుపునిచ్చా రు. ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ ఎస్ యూనిట్ 4 ప్రత్యేక శిబిరం నంద మూరి నగర్‌లోని ఎంఎస్ నగర్‌లో ప్రిన్సిపల్ డా.ఏసీఆర్ దివాకర్‌రెడ్డి అధ్యక్షతన ప్రారంభించి మాట్లాడారు. ముఖ్య అతిథిగా ఆర్ట్స్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ రంగ స్వామి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు తమలో ఉన్న ఆత్మన్యునత భావాన్ని తగ్గించుకుని, సమాజ సేవకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్ మాట్లాడుతూ 7 రోజుల క్యాంపులో భాగంగా ఎంఎస్ నగర్ పార్కులో శ్రమదానం, పరిశుభ్రత, పచ్చదనం పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఎంవైఎల్ నరసింహం, అనంతరెడ్డి, శేషారెడ్డి, రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## టిడిపి, జనసేన ప్రభంజనం సృష్టించడం ఖాయం

**– జనసేన అర్బన్ ఇంచార్జ్ టిసి వరుణ్**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాజకీయ చైతన్యానికి ప్రతికైన అనంత జిల్లా కేంద్రంలో జనసేన ప్రచార వాహనాలు ప్రభంజనం సృష్టించాయి. శనివారం రాంనగర్ జనసేన పార్టీ కార్యాలయం వద్ద జనసేన జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్ టి సి వరుణ్ 26 ప్రచార వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వరుణ్ మాట్లాడుతూ... కొట్టే వారి విజయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ప్రచార వాహనాలను జనసేన పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు నాగబాబు మంగళగిరిలో ప్రారంభించారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఈ ప్రచార వాహనాలు విస్తృతంగా పర్యటిస్తాయన్నారు. అందులో భాగంగా జనసేన పార్టీ కి ఎంతో పట్టు ఉన్న అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఈ వాహనాలు ప్రవేశించడంతో జనసేన టిడిపి ఉమ్మడి కార్యకర్తల్లో ఎంతో ఉత్సాహం నెలకొనిందన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని డివిజన్లో ఈ వాహనాలు పర్యటిస్తాయని, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలను సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడమే ఈ ప్రచార వాహనాల ముఖ్య ఉద్దేశం అన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గం లో ఉమ్మడి అభ్యర్థి విజయం తధ్యమని, జనసేన జెండా టిడిపి అజెండా రెపరెపలాడిస్తామని వరుణ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిలు పత్తి చంద్రశేఖర్, కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శిలు రాపా ధనుంజయ, కిరణ్ కుమార్, జయమ్మ, అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేష్, హుస్సేన్, నగర కార్యదర్శిలు లాల్ స్వామి, రాజేష్ ఖన్నా, కుమ్మర మురళి, నాగార్జున, సంపత్, వల్లంశెట్టి వెంకటరమణ, ఆకుల అశోక్, నెట్టిగంటి హరీష్, మంగళ కృష్ణ, కార్యక్రమాల కమిటీ సభ్యులు కలిమిశెట్టి వెంకటేష్ (పాముర‌ాయి), సంతోష్, మరియు వీరమహిళలు అనసూయ, దాసరి సరిత, అంజలి, వర్షిత నాయకులు విజయ్ భాస్కర్, నజీమ్, హరికృష్ణ, హరీష్, ఉదయ్, శిక్ష, వంశీ, విజయ్ రాయల్, నౌషాద్, ఉదయ్, హరి సాయి, ప్రసాద్ పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ : సామకోటి



**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** నియోజకవర్గం మున్సిపల్ జిల్లా కేంద్రం లో బాబు ష్యూరిటీ,భవిష్యత్ గ్యారెంటీ' కార్యక్రమాన్ని మొదలుపెట్టి మన భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ అనే కార్యక్రమం ద్వారా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి గారి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్న శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ గారు అనంతరం ఈ సందర్భంగా పత్రికా ముఖంగా శనివారం నాడు మున్సిపల్ పరిధిలో పర్యటిస్తూ వారు మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ లో బీసీల పార్టీ ఏదైనా ఉందంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీయే నని... నందమూరి తారక రామారావు గారు పార్టీని స్థాపించినప్పటి నుంచి బీసీల అభివృద్ధికై పాటుపడుతూ నేడు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూడా బీసీల అభివృద్ధికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. బడుగు బలహీన ఎస్సీ ఎస్టీ మైనార్టీ కులాలకు ఎక్కువ శాతం రిజర్వేషన్ కల్పించిన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం పార్టీయేనని, సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాల్లో కులమత బేధాలు లేకుండా అందించారన్నారు. ఎన్నికల సమయంలో ప్రచారం చేసుకునే నాయకుల కన్నా,కష్ట సుఖాలలో ఎల్లప్పుడు ప్రజల వెంట పోరాడుతూ పార్టీ కోసం పని చేసే నాయకుడికి మద్దతు ఇవ్వాలని నాలుగేళ్లలో వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్తామని, ప్రజలకు చేసిన మోసాన్ని,ధరల పెరుగుదల తదితర అంశాలను ప్రజలకు వివరిస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు విడుదల చేసిన మినీ మేనిఫేస్టోలోని అంశాలపై ప్రజల్లో చైతన్యం చేసేందుకు కృషి చేస్తామని, రాబోయేది టీడీపీ ప్రభుత్వమేనని,ఈ మేనిఫేస్టో తో జగన్ ప్రభుత్వం బంగాళాఖాతంలో కలిసిపోతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పచ్చ మల్లికార్జున, మూర్తి, యరాం, నరసింహులు, పార్టీ యువ నాయకులు నాగరాజు,అంజి నాయు డు, ఓబులేష్, హరి ప్రసాద్,రమేష్ పాల్గొన్నారు.

# వ్యవసాయ బోరు బావుల కేబుళ్ళు టార్గెట్..!

- రాత్రి అయితే చాలు జోరుగా చోరీ..
- లబోదిబోమంటున్న అన్నదాతలు..
- సిసి పుటేజ్‌తో బహిర్గతం..



**మడకశిర మేజర్ న్యూస్ :** నియోజక వర్గ వ్యాప్తంగా రాత్రి అయితే చాలు అన్నదాతల వ్యవసాయ బోరు బావుల కేబుళ్ళను గుర్తుతెలియని దుండగులు టార్గ్ ట్ చేసి మరి దోచుకెళ్తు న్నారు. దీంతో రైతన్నల కంటి మీద కునుకు కరువవుతోంది. ఓ వేళ రాత్రుల్లో కెబుళ్ళు చోరీని అరికట్టాలను కొని పంట పొలాల వద్దకు కాపలా వెళ్దామనుకుంటే వన్యప్రాణు ల బెడద వెంటాడుతోంది. ఇప్పటికే రాత్రుల్లో పొలం బాట పట్టిన రైతులపై వన్య ప్రాణులు దాడులు చేసిన సంఘటనలు అధికంగా వుంటున్నాయి. దీంతో రైతుల పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యి అన్న చందంగా తయారైంది. పగలంతా పొలం పనులు చూసుకొని రాత్రైతే వన్య ప్రాణుల బెడద కారణంగా చీకటి పడేలోపు రైతన్నలు ఇంటికి పరిమితి అయిన ఇటీవల వ్యవసాయ బోరు బావుల వరుస కెబుల్ చోరీలతో మనసంతా పొలం పైనె నిమగ్నం చేస్తూ రాత్రంతా జాగరణతో కాలం వెలుబుచ్చాల్సిన దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో రైతుల అసహాయ తను ఆసర చేసుకొని రాత్రుల్లో చోరులు కెబుల్ చోరీలకు తెగబడుతున్నారు. చోరులు వ్యవసాయ బోర్ల కెబుళ్ళ చోరీతో పాటు గ్రామాల రక్షిత మంచినీటి పథకాల బోరు బావులను వదలటం లేదు.ఇప్పటికే మడకశిర మండల పరిధిలోని గుర్రపు కొండ ,కదిరేపల్లి, మెళవాయి, గుండుమల,తదితర గ్రామాల పరిధిలోని దాదాపుగా 50 మంది రైతులకు చెందిన వ్యవసాయ బోర్ల కేబుల్ వైర్లను దొంగలు దోచుకెళ్లా రు.గుడిబండ మండలం జమ్మల బండ, రాళ్లపల్లి తదితర గ్రామాల్లో సైతం రాత్రి అయితే చాలు ఎతేచ్చగా బోర్ల కేబుళ్ళు ఎత్తుకెళ్లా రు.ఈతతంగమంతా కేవలం ఈ రెండు మండలాల్లోనే కాకుండా నియోజకవర్గం పరిధిలో అన్ని మండలాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొని ఉంటుంది. వర్షాధారితమైన ఈ ప్రాంతంలో అసలే వర్షం ముఖం చాటేయడం మరో ప్రక్క భూగర్భజాలాలు అడగంటి పోతూ వస్తున్న తరుణంలో ఉన్న అరకొర నీటితోనే రైతులు వ్యవసాయంపై మక్కువ చావక పంట సాగు చేసుకుంటూ వస్తున్నా రు.ఇలా ఉండగా జమ్మల బండ గ్రామ సమీపంలో రైతు వ్యవసాయ పొలంలో ఏర్పాటుచేసిన నిఘా నేత్రంలో (సిసి కెమెరా)ఓ చోరుడు బోరు బావి కేబుల్ వైర్ ను చోరీ చేస్తున్న దృశ్యం చిత్రీకరించిన చిత్రాలు సోషియల్ మీడియాలో హల్ చల్ కావడంతో ఈ విషయం కాస్త బయటకుపొక్కింది. ఇటువంటి పరిస్థితుల్లో బోరు బావుల కేబుల్ వైర్లు చోరీలు జరుగుతుండడంతో అన్నదాతలు మరింత అప్పుల ఊబిలోకి కూరుకుపోతూ వస్తున్నారు. కేబుల్ చోరీ విషయమై సమ్మందిత స్టేషన్లలో ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోవడంతో రైతులు మనోవేదనకు గురి అవుతూ వీధిలేని పరిస్థితిలో అరువు చేసి మరి కేబుల్ వైర్లను తెచ్చుకొని బోర్లకు వేసుకొని తమ దుర్భర స్థితి ని తిట్టుకుంటూ వ్యవసాయ పనుల్లో విధిలేని పరిస్థితుల్లో నిమగ్నం అవుతు వస్తున్నారు.ఇప్పటికైనా పోలీసు వ్యవస్థ నిద్ర వస్తున్న వేడి ప్రజానీకానికిఅన్నం పెట్టే అన్నదాతకు అండగా నిలిచి బోరుబావుల కేబుల్ వైర్లు చోరుకి గురికాకుండా శాఖ పరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# వైభవంగా చిదంబరయ్య స్వామి వేడుకలు

**శింగనమల మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని పెద్దమట్లగొంది గ్రామంలో వైభవంగా చితంబర స్వామి మహా శివరాత్రి మహొూత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.పెద్దమట్ల గొంది గ్రామస్తులు శివరాత్రి మహొూత్సవ వేడుకలు శుక్రవారం రాత్రి 12 గంటల సమయంలో చుట్టుపక్కల 10 గ్రామాల భక్తులు హాజరై ప్రత్యేక పూజలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ పెద్దలు స్వామివారిని రుద్రాభిషేకం వివిధ అలంకారంతో ప్రత్యేక పూజలు వారికి అలంకారం తో పెద్ద మట్ల గొంది గ్రామంలో చితంబరయ్య స్వామి నీ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అలాగే వచ్చిన భక్తులకు పెద్ద మట్ల గొంది గ్రామంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు శివరాత్రి సందర్భంగా గ్రామంలో స్వామి భక్తి మండల ఆధ్వర్యంలో బజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు భక్తులు, పెద్ద ఎత్తున హాజరయ్యారు.



# సహకార సంఘ భవన నిర్మాణానికి మంత్రి భూమి పూజ

**-ఘనంగా మంత్రి ఉషశ్రీ చరణ్ దంపతులకు సన్మానం**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలోని గోరంట్ల సహకార సంఘం కార్యాలయ ఆవరణంలో రూ.44లక్షలతో నూతన సహకార సంఘం భవన నిర్మాణానికి మంజూరైన పిఏసిఎస్, ఎంఎస్‌సి నిధులతో రాష్ట్ర మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ ప్రత్యేక పూజలు నిర్వహించి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గత కొన్ని ఏళ్లుగా శిలావస్థకు చేరుకొని, సిబ్బంది రైతులు ఇబ్బంది పడుతున్న తరుణంలో పిఏసిఎస్ మరియు ఎంఎస్ సి గ్రాంటు కింద నిధులు విడుదల కావడంతో మంత్రి చేతుల మీదుగా సహకార సంఘం అధ్యక్షులు సీఈవోలు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాణ్యతగా, త్వరితగతిన భవన నిర్మాణం చేపట్టి సిబ్బందికి రైతులకు వాడుకులోకి తీసుకువచ్చి మంచి సేవలు అందించాలని మంత్రి కోరారు,

మంత్రి ఉషశ్రీ చరణ్ దంపతులకు బస్టాండ్ సర్కిల్ నందు మేజర్ కార్పొరేషన్ డైరెక్టర్ రమాదేవి శంకర్ ఆధ్వర్యంలో క్రేన్ ద్వారా భారీ గజమాలతో బాణాసంచ పేల్చుతు ఘన స్వాగతం పలికారు. అదే విధంగా కార్యక్రమం అనంతరం మంత్రి ఉష శ్రీ చరణ్ దంపతులు మేదర శంకర స్వగ్రాహానికి వెళ్లగా మంత్రికి చీర సారలను కుటుంబసభ్యులు, బంధువులు అందించి, అత్యధిక విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షులు శివ శంకర్ రెడ్డి,రఘురామిరెడ్డి, భయపరెడ్డి,పాటూరి శంకర్ రెడ్డి, అమరప్ప హనుమంత రెడ్డి, రాజేంద్రప్రసాద్, సహకార సంఘం సీఈవోలు జగన్మోహన్ రెడ్డి, సందీప్ కుమార్, అన్వర్ సాహెబ్, శంకర్ చెన్నారెడ్డి తోపాటు ఎంపీపీ ప్రమీల మూర్తి, జడ్పిటిసి పాలే జయరామ్ నాయక్, సర్పంచ్ సరోజ నాగే నాయక్, జెడ్పికో ఆప్షన్ డాక్టర్ భాషా, మండల కో ఆప్షన్ అబ్దుల్ జబ్బర్, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ పక్రుద్దీన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నూర్ మొహమ్మద్, సర్పంచులు ప్రభాకర్ రావు, అశ్వర్త రెడ్డి, నర్సిరెడ్డి,రామాంజనేయులు,వాసుదేవ నాయక్, శివానంద, ప్రమీల ముసలి రెడ్డి, ఆది, మాజీ సర్పంచ్ పివి శివారెడ్డి, హరినాథ్ రెడ్డి, బుదిలి శ్రీనివాస్ రెడ్డి, రంగా రెడ్డి, తులసి కుమార్, శ్రీనివాసులు, అడవి శంకర, నారాయణ రెడ్డి, డ్రైవర్ నాగరాజు, ఎంపిటిసి ఒబులరెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాసులు, పులేరు సురేష్ రెడ్డి, బాబా వలి, లక్ష్మిరెడ్డి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బస్టాండ్ సర్కిల్ లోని వాల్మీకి మహర్షి విగ్రహానికి మంత్రి పులమాలలు వేసారు.

# దానగుణం అలవర్చుకుంటే మానవతా విలువలు పెరుగుతాయి

**- ఎమ్మెల్యే కేతిరెడ్డి సోదరుడు కృష్ణారెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** దాన గుణమును అలవర్చుకున్నప్పుడే మానవతా విలువలు పెరుగుతాయని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు వెంకటకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు కొన్ని సంవత్సరాలుగా ఆర్థిక సాయం అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఇందులో భాగంగానే మండల పరిధిలోని రావల చెరువు గ్రామంలో కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్న లక్ష్మీనరసమ్మ అనారోగ్యంతో బెంగళూరులో చికిత్స పొందుతూ మృతి చెందింది. లక్ష్మీ నరసింహను కాపాడుకోవడానికి కుటుంబ సభ్యులు 8 నుండి 10 లక్షలు దాకా ఖర్చు చేసినా కూడా ఫలితం దక్కలేదని తెలిసింది. ఈనెల 8వ తేదీన మృతి చెందడం జరిగింది. అంత్యక్రియలకు కూడా డబ్బు లేకపోవడంతో ఆ కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనతో బాధలో ఉండిపోయారు. విషయం తెలుసుకున్న రావల చెరువు ప్రతాపరెడ్డి తక్షణమే ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి శనివారం తన నివాసంలో సోదరుడు వెంకటకృష్ణారెడ్డి చేతుల మీదుగా అంత్యక్రియలకు 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కేతిరెడ్డికి సోదరుడికి కృతజ్ఞతలను తెలిపారు. నియోజకవర్గంలో ఏదో ఒక రూపములో ఎమ్మెల్యే కేతిరెడ్డి తో పాటు, ఎమ్మెల్యే భార్య సుప్రియ, ఎమ్మెల్యే సోదరుడు వెంకటకృష్ణారెడ్డి తమదైన శైలిలో బడుగు బలహీన వర్గాల ప్రజలను ఆదుకుంటూ నియోజకవర్గంలో మంచి గుర్తింపు తో పాటు మన్ననలు పొందుతున్నారు. ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం పట్ల నియోజకవర్గ ప్రజలు, బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### ఎన్ని జెండాలు జతకట్టినా

# జగన్ ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరు

**- మంత్రి ఉషశ్రీ**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** శనివారం నాడు పట్టణంలోని 9వార్డులో శనివారం ఆత్మీయ పలకరింపు కార్యక్రమంను మంత్రి ఉషశ్రీ చరణ్ చేపట్టారు. ఈ సందర్భంగా వార్డులో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ నాడు మోడీ ని కించపరిచే విదంగా మాట్లాడిన చంద్రబాబు నేడు బీజేపీతో జతకట్టడం పట్ల చంద్రబాబు ఉనికి ఎక్కడో ఈ రాష్ట్ర ప్రజలకు చెప్పాల్సిన భాద్యత వుందని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషాశ్రీ చరణ్ పేర్కొన్నారు. పొత్తులో భాగంగా పవన్ కళ్యాణ్ ని ఎంపీ గా పంపిస్తున్నారని చంద్రబాబు కుట్ర రాజకీయం ఎలా ఉంటుంది ఈ రోజు పవన్ కళ్యాణ్ ను ఎంపీగా పంపడమంటే ఎక్కడైనా తనకు అడ్డం వస్తాదేమోనని కనీసం పేరుకైనా సీఎం అనే మాట రాకూడదని ఆయన్ని ఎంపీకి పంపుతున్నారన్నారు. పవన్ కళ్యాణ్ చాలా క్లారిటీ గా అర్థం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రజలుకు చంద్రబాబు కుట్ర లు గురించి తెలుసని టీడీపీ, జనసేన, బీజేపీ వీళ్ళందరూ కలిసే వున్నారని పొత్తులు కలిసి వచ్చినా జగన్ మోహన్ రెడ్డి సింగిల్ గా వస్తారని తెలిపారు. ప్రతి గడప లో జగనన్న కు ప్రజల నుండి మంచి స్పందన వస్తోందన్నారు. పూర్తి మెజారిటీతో తిగిగి జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా వస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు గత ఐదేళ్లలో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీలు కూడా అమలు చేయడం జరిగిందన్నారు. మొన్న పెనుకొండ లో జరిగిన చంద్రబాబు, లోకేష్ సభలు జనాలు లేక సభలు విజయవంతం కాలేదు అన్నారు. కనీసం సిద్ధం సభలో పార్కింగ్ స్థలంలో 10శాతం కూడా సభ స్థలం లేదని తెలిపారు. ఇవన్నీ చూస్తూ ఉంటే ప్రజలందరూ జగన్ వైపు ఉన్నారన్నారు. పొత్తులతో చంద్రబాబుకు ఒరిగేది ఏమీ లేదని తెలిపారు. వార్ వన్ సైడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ ఛైర్పర్సన్ ఉమర్ ఫరూక్, వైస్ చైర్మన్ సునీల్, స్థానిక కౌన్సిలర్ శ్రీరాములు, సుధాకర్ రెడ్డి, గణేష్, రఘునాథ రెడ్డి, తయూబ్, బోయ బాబు, సద్దాం, శేషాద్రి, రామాంజి, యాసిన్, టౌన్ కన్వీనర్ నరసింహ, నాయకులు శంకర్ రెడ్డి, కొండల రాయుడు, వెంకటేష్, గోపాల్, రాజశేఖర్ రెడ్డి, ఆంజనేయులు, నాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 11న లేపాక్షిలో పిఎంఎన్ఏఎం అప్రెంటిషిప్ మేళా

**- శ్రీ సత్య సాయి జిల్లా డిఐఈఓ ఏ రఘునాథరెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఈ నెల 11వ తేదీన శ్రీ సత్యసాయి జిల్లాలోని లేపాక్షి ఐటిఐ కళాశాలలో అప్రెంటిషిప్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఏ. రఘునాథరెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ అప్రెంటీషిప్ మేళాలో ఐటిఐ అండ్ ఇంటర్మీడియట్ ఒకేషనల్ గ్రూపులలో చదివి ఉత్తీర్ణులైన వారు పాల్గొనవచ్చునని తెలిపారు. ఈ మేలాకు విప్రో, కియా మోటార్స్, బెర్జర్ పెయింట్స్, రవిశంకర్ ఇండస్ట్రీస్, రోల్ వెల్ ఇండస్ట్రీస్, హెూండా మొబైల్స్, హెూండా స్టీల్ కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు వివిధ కంపెనీలలో తగిన స్టైఫండ్ కూడా చెల్లిస్తారని తెలిపారు. ఈ మేళాలో పాల్గొనదలచిన వారు బయోడేటా, ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలతో సహా హాజరుకావాలని తెలిపారు. ఇంటర్ ఒకేషనల్ గ్రూపులు చదివిన వారు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు ట్రైనింగ్ ఆఫీసర్ ఓబులేసు సెల్ నెంబర్ 9490445744 కు గాని, రాయపా రెడ్డి ప్రిన్సిపాల్/ కన్వీనర్-లేపాక్షి సెల్ నెంబర్ 9440258629 కు గాని, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు సెల్ నెంబర్ 9493420695 కు గాని సంప్రదించాలని తెలిపారు.

## ఘనంగా జరిగిన కుష్మాండ దీపోత్సవం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కేపిటి వీధిలో గల చక్రవర్తి థియేటర్ ఎదురుగా ఉన్న శ్రీ స్వయంభు కాలభైరవ స్వామి ఆలయంలో అమావాస్య పూజలు కుష్మాండ దీపోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా పూజారి ధనుంజయ ఆచారి నిర్వహించారు. ఈ సందర్భంగా ధనుంజయ ఆచారి కాల భైరవ స్వామిని ప్రత్యేక పూజలతో పాటు ప్రత్యేక అలంకరణ గావించిన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. అమావాస్య రోజున ఇటువంటి కార్యక్రమాలు నిర్వహణ పట్ల కుటుంబంలో అన్ని దోషాలు తొలగి మంచి జరుగుతుందని అర్చకులు తెలిపారు. తదుపరి మంగళహారతి తో పాటు అన్నప్రాసాధ సేవా కార్యక్రమం కూడా నిర్వహించామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవ బృందంతో పాటు అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

## దర్గా పేటలో ఉచిత మెగా వైద్య శిబిరం



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణంలో దరా ్గపేట నందు శ్రీబాబాయ్య స్వామి దర్గాపీఠాపతి కెఎస్ ఎస్‌బి తాజ్ బాబా ఆశీస్సులతో కాబోయే పీఠాధిపతి నజర్ హుస్సేని ఆధ్వర్యంలో డాక్టర్ సయ్యదా తౌఖీరా తబస్సుమ్ అధ్యక్షతన బెంగళూరుకు చెందిన సప్తగిరి హాస్పిటల్ వారి సహకారంతో శనివారం పెనుకొండ పట్టణం దర్గాపేట లోని పెద్ద దివాన్ ఖానా లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గుండె జబ్బులు, న్యూరో సర్జరీ, కిడ్నీ స్టోన్ మరియు క్యాన్సర్‌కు సంబంధించిన వ్యాధులకు చికిత్స నిర్వహించారు. వైద్య శిబిరం లో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. దాదాపు 20మంది పెషేంట్ లు శస్త్ర చికిత్స కు బెంగళూరు రెఫర్ చేశారు. దాదాపుగా 450 మందికి చికిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రచయితల అధ్యక్షుడు జాబిలి చాంద్ బాషా, టిప్పు సుల్తాన్, ఉమర్ ఫారుఖ్ ఖాన్, బాబా, అహ్మదీ, షక్షా, జింకా నూర్, దాదు, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరిన శ్రీరంగరాజు పల్లి, పాపిరెడ్డి పల్లి గ్రామస్తులు



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుగొండ పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పరిగి మండలం శ్రీరంగరాజు పల్లి, పాపిరెడ్డి పల్లి గ్రామస్తులు వైసీపీ పార్టీని వీడి 13కుటుంబాలు టిడిపిలోకి చేరారు. ఈ సందర్భంగా వారిని పెనుకొండ నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల టిడిపి నాయకులు భాస్కర్, మారుతి, సురేష్, వెంకటేష్, సోమన్న, జి వెంకటేష్, జయశంకర్, గంగప్ప, శ్రీరాములు, గణేష్, నవీన్, సిద్ధప్ప, రామాంజనేయులు. తదితరులు పాల్గొన్నారు.

## నేడు మూడు మండలాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**– డిప్యూటి ఎగ్జికుటీవ్ ఇంజనీర్ సుబ్రమణ్య ప్రసాద్**

మడకశిర మేజర్ న్యూస్ : నియోజక వర్గం పరిధిలో మూడు మండలాల్లో 33 కెవి సరాఫరా అయ్యె విద్యుత్ ప్రధాన లైను అత్యవసర మరమ్మతుల కారణంగా ఆదివారం నాడు విద్యుత్ అంతరాయం ఏర్పడను న్నదని డిప్యూటి ఎగ్జికుటీవ్ ఇంజనీర్ సుబ్రమణ్య ప్రసాద్ తెలిపారు. విద్యుత్ అంతరాయం నియోజకవర్గంపరిధిలోని రొళ్ళ మండలంలోని రోళ్ళ, రత్నగిరి, బొమ్మ గుండన హళ్ళి ఉప కేంద్రాల పరిధిలో ని గ్రామాలతో పాటు అగళి మండలంలోని అగళి,మధూ డి, హుళ్ళికెర దేవర హళ్ళి, రామనపల్లి ఉప కేంద్రాలలో పరిధిలోని గ్రామాలు, అదేవిధంగా గుడిబండ మండల పరిధిలోని మందల పల్లి ఉప కేంద్రం పరిధిలో గల గ్రామాలలో ఆదివారం ఉదయం 7.00 గంటల నుండి 11.00 గంటల వరకు విద్యుత్ అంతరాయము ఏర్పడను న్నదని కావున విద్యుత్ వినియోగదారులు సమస్య ను గుర్తెరిగి విద్యుత్ శాఖా అధికారులకు సహకరించాలని డిప్యూటీఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్రమణ్య ప్రసాద్ కోరారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



అగళి మేజర్ న్యూస్: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని గ్రీన్ భారత్ ఫౌండర్ అండ్ చైర్మన్ శంకర్ నారాయణ అన్నారు. స్థానిక అగళి బీసీ హాస్టల్ ఆవరణము నందు శనివారం ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మొక్కలు పెంప కం తోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమ న్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కను నాటడంతో పాటు దానిని పెంచి పెద్దది చేయాలన్నారు. గ్రీన్ భారత్ అధ్యక్షుడు కామరాజు మాట్లాడుతూ చెట్లను నరకడం వల్ల సకాలంలో వర్షాలు కురవక వాతావరణం దెబ్బతింటుందని కాలుష్యం బారిన పడి ప్రజలు అనారోగ్యం పాలవుతారన్నారు. అందుకే చెట్లను విరివిగా పెంచాల్సిన అవసరం ఉన్నదన్నారు. హాస్టల్ వార్డెన్ సికిందర్ భాష మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించగలుగుతామని వార్డెన్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భారత్ ఫౌండర్ అండ్ చైర్మన్ శంకర్ నారాయణ, గోరంట్ల ఏపిటి ఎఫ్ నాయకుడు సూర్యనారాయణ రెడ్డి, మడకశిర ఏరియా గ్రీన్ భారత్ అధ్యక్షుడు కామరాజ్, బీసీ హాస్టల్ వార్డెన్ సికిందర్ భాష, హాస్టల్ విద్యార్థులు ఉన్నారు.

## మృతులకు నివాళులర్పించిన కందికుంట



కదిరి, మేజర్న్యూస్ : తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్తలు మృతి చెందిన విషయం తెలుసు కొన్న తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ నివాళుర్పించారు. కదిరిపట్టణ సమీపంలోని మూరి ్తపల్లికి చెందిన సురేంద్ర నాయుడు గుండెపోటుతో మృతి చెందగా వారికి ఇంటికి చేరుకొన్న ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట భౌతిక ఖాయం పై పూల మాల లు వేసి నివాళుర్పించారు. అలాగే కదిరి రూరల్ మండలంలోని పట్నం గ్రామానికి చెందిన కార్యకర్త కిష్టప్ప మృతి చెందడంతో నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కందికుంట వెంట తెదేపా నాయకులు ఉన్నారు.

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాలపాటి దిన్నే శ్రీ ఆంజనేయస్వామి ఆల యంలో శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఉదయం నుం చి ఆలయ శుద్ధి, అర్చనలు, అభిషే కాలు తోపాటు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. పలు ప్రాంతాలు నుండి భక్తాదులు విచ్చేసి స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరిం చారు. అలయ ప్రాంగణం శ్రీ రామ నామ స్మరణ తో మారుమోగింది.

### తెలుగు యువత ఆధ్వర్యంలో

# నా మొదటి ఓటు చంద్రబాబుకే కార్యక్రమం



**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** పుట్టపర్తి టిడిపి కార్యాలయంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, రాష్ట్ర టిడిపి పార్టీ ఆదేశాల మేరకు పట్టణ కన్వీనర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో నా తొలి ఓటు చంద్రబాబుకే అనే కార్యక్రమంలో భాగంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. శనివారం తెలుగు యువత నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ 18ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు నమోదు చేసుకుని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి పార్టీ కి తమ అమూల్యమైన ఓటు వేసి వేయించి గెలిపించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ యువకులు ఉద్యోగ అవకాశాలు లేక పక్క రాష్ట్రాలకు వలసలు వెళ్తున్నారని యువత చెడు వ్యసనాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆరోపించారు, గత టీడీపీ హయాంలో చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపడంలో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు, మన రాజధాని అమరావతి గా నిర్మాణానికి శ్రీకారం చుట్టి దేశ చిత్రపటంలో మన రాష్ట్రాన్ని అగ్రగామిగా కృషి చేసింది చంద్రబాబు అని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి మన చేతుల్లో ఉందని దొంగలు దోపిడీ దారులను ఎన్నుకుంటే రాష్ట్రం రావణకాష్టమే అని యువత ఆలోచించి ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి అంబులెన్స్ రమేష్, పుట్టపర్తి నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు ఓబుల రెడ్డి, నియోజకవర్గం కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి మనోహర్ మాల, ఉపాధ్యక్షులు వైవీ మురళీ చౌదరి, బొల్లి సుధీర్, బాడా మహేష్ రెడ్డి, హిందూపురం పార్లమెంటు టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి గణేష్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శివపార్వతుల బ్రహ్మరథోత్సవం

**– శివనామ స్మరణతో మారు మ్రోగిన లేపాక్షి**

**లేపాక్షి మేజర్ న్యూస్ :** శిల్పకళలకు నిలయమైన లేపాక్షి వీరభద్రాలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు భక్తజన సందోహం మధ్యన అంగరంగ వైభవంగా జరిగాయి. మహాశివరాత్రి బ్రహ్మోత్సవంలో భాగంగా శనివారం ఉదయం ఆలయ కార్య నిర్వహణ అధికారి నరసింహమూర్తి , ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ ల ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ ,శ్రీనివాస్ కుమార్ లు వీరభద్ర స్వామి దుర్గాదేవి కి అభిషేకార్చనలు నిర్వహించారు .అనంతరం స్వామివార్లకు వివిధ రకాల పుష్పాలతో చక్కగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆంధ్ర కర్ణాటక ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం 10 గంటలకు వేద పండితులు సునీల్ శర్మ ఆధ్వర్యంలో పండితులు రథసంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వీరభద్రాలయంలో దవనోత్సవ పూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. 12 గంటలకు శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు చైర్మన్ ఆధ్వర్యంలో వేద పండితులు విశేష పూజలు నిర్వహించారు .12 గంటల 30 నిమిషాలకు ఆలయం శివనామ స్మరణలతో దద్దరిల్లింది అనంతరం వచ్చిన అధికారులు,





ప్రజాప్రతినిధులకు చైర్మన్ ఆధ్వర్యంలో సత్కరించడం జరిగింది .అనంతరం బ్రాహ్మణులు ఉపవాస దీక్షతో శివపార్వతుల విగ్రహాలను ఊరేగింపుగా ఆలయం నుండి బ్రహ్మరథం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు బ్రహ్మ రథం పై ఉత్సవ విగ్రహాలను ఉంచి ప్రత్యేక పూజల నిర్వహించి అనంతరం ఊరేగింపుగా ముందుకు సాగింది. మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రారంభమైన బ్రహ్మరథోత్సవ ఊరేగింపు 2.30గంటల కు భజన మందిరం వరకు కొనసాగింది. సాయంత్రం 5.30 నిమిషాల సమయంలో భజన మందిరం నుండి కింది బస్టాండ్ వరకు మారు తేరు కొనసాగింది. అయితే ఈ రథోత్సవం కార్యక్రమం లో కేరళ వాయిద్య బృందం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పార్వతుల ఉత్సవ విగ్రహ రథోత్సవ సమయంలో వారు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అదేవిధంగా బ్రహ్మోత్సవాల్లో భాగస్వాములుగా నిలిచిన అన్నదాన సత్రం కమిటీ సభ్యులకు,రథోత్సవంలో భాగస్వాము లైన తలారులకు,పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసిన హిందూపురం రూరల్ సీఐ ఈరన్న,ఎస్సై గోపి లకు,లేపాక్షి మండల బిజెపి అధ్యక్షుడు నరసింహమూర్తి ని దుశ్శాలువలతో సన్మానించడం జరిగింది.

## సెమీ ఫైనల్‌కు చేరిన నాలుగు జట్లు

అగళి మేజర్ న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణము నందు అగళి ప్రీమియర్ లీగ్ సీజన్ వన్ క్రికెట్ టోర్నమెంటులో రెండవ రోజు శనివారం ఆట ముగిస్తే సమయానికి అగలి,ఉల్లేకెర, కోడిపల్లి, రా వు డీ జట్లు సెమీఫైనల్ కు అర్హత సాధించినట్లు ఆర్గనైజర్లు గోవిందరాజు, రవి,మూర్తి, హరీష్ లు తెలిపారు.. ఆదివారం మొదటి సెమీఫైనల్ లో అగలి ఉల్లేకెర జట్లు తలపడుతున్నాయని వీటిలో గెలిచిన జట్టు డైరెక్ట్ గా ఫైనల్ కు వెళుతుంది. ఓడిన జట్టు రెండవ సమీఫైనల్ ఆడనున్న కోడిపల్లి మరియు రా వు డీ జట్లలో గెలిచిన జట్టు మీద ఆడనుంది. కోడిపల్లి జట్టు సెమి ఫైనల్ కు సెలెక్ట్ అయినందుకు కోడిపల్లి కామరాజు ప్రతి ఒక ఆటగాడికి తల 500 రూపాయలు బహుమానం అందజేశారు. ఆదివారం జరిగే క్రికెట్ ఫైనల్ మ్యాచ్ లో అగళి టీం గెలవాలని అగళి అగలి గ్రామం వందలాది అభిమానులు ఎంతో ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భారత్ ఫౌండర్ డాక్టర్ శంకర్ నారాయణ, గ్రీన్ భారత్ మడకశిర తాలూకా అధ్యక్షులు కామరాజు, నేషనల్ హ్యూమన్ రైట్స్ చంద్రు బసప్ప సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## లేపాక్షి శివరాత్రి రథోత్సవంలో అన్నదానం

లేపాక్షి మేజర్ న్యూస్:– మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా లేపాక్షి లో పలువురు అన్నదాన కార్యక్రమం తో పాటు మజ్జిగ ,నీటి పాకెట్లను పంపిణీ చేశారు. అన్నదాన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆలయం కింది భాగాన ముదిరెడ్డిపల్లి జగదీష్ మిత్ర బృందం ఆధ్వర్యంలో, హరీష్ గుప్తా నేతృత్వంలోనూ, కంచి సముద్రం రహదారిలో, లేపాక్షి మండలం టిడిపి కన్వీనర్ జయప్ప,మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా లేపాక్షి అంబేద్కర్ యువసేన, తెలుగుదేశం నాయకులు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగింది. డాక్టర్ గోపీచంద్ ఆధ్వర్యంలో నీటి పాకెట్ల పంపిణీ చేయడం జరిగింది.



# మహిమాన్వితుడు వీరనారాయణ స్వామి..

**– జాతరవేలాదిగా తరలివచ్చిన భక్తులు**





**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** మహా శివరాత్రి పండుగ మరుసటి రోజైన శని వారం మండల పరిధి లోని సంకేపల్లి పరుష మానులలో ప్రత్యేక గద్దెపై కొలువైన మహా మహి మాన్వితుడు వీరనారాయణ స్వామి ని దర్శించుకొనడానికి తరలివచ్చిన వేలాది భక్తుల శరణు ఘోష లతో ఆ ప్రాంతం దద్దరి ల్లిపోయింది. కమ్మవా రిపల్లిలో నిత్య పూజ లు అందుకునే వీర నారాయణ స్వామి ప్రతి ఏటా శివరాత్రి మరుసటి రోజున సంకేపల్లి పరుష మానులలోకి తరలి వచ్చి సాయంకాలం వరకు భక్తులకు దర్శన భాగ్యం కల్పించడం ఇక్కడి ఆచారం. ప్రత్యే క గద్దపై కొలువైన స్వామివారిని చుట్టు ప్రక్క ప్రాంతాల నుంచే కాక దూరప్రాంతాలకు చెందిన భక్తులు దర్శిం చుకోవడం, తమ మొక్కులు తీర్చుకో వడం ఆనవాయితీ. పాడి పంటలు సమృ ద్ధిగా పండాలని, ఎటు వంటి ఇతి బాధలు కలగకుండా గ్రామీణ ప్రజల ప్రశాంతంగా జీవించాలని, సాగుకు అవసరమైన వర్షాలు బాగా కురవాలని, పంటలు బాగా పండా లని మొక్కుకునే రైత న్నలు తమ భక్తి చాటు కొనడానికి తమకు చెందిన ఎద్దుల పండ్ల ను, ఎద్దులను ప్రత్యే కంగా అలంకరించి స్వామివారి గద్దె చుట్టూ ప్రదక్షిణలు చేయించడం ఇక్కడ ప్రత్యేకత, ఇలవేల్పుగా పిలిచిన పలికే దైవంలా స్వామి వారిని భావిం చి వేలాది కుటుం బాలు తమ తమ పిల్లలకు ఆడ మగ భేదం లేకుండా స్వామివారి పేరును పెట్టుకొని తమ భక్తిని చాటుకోవడం జరుగు తుంది. ఇంటిలో నలు గురు ఐదుగురికి సైతం నారాయణ మ్మ, నారాయణస్వామిలుగా పెట్టుకోవడం జరుగు తోంది. మహా శక్తివంతుడైన స్వామి వారిని నేరుగా దర్శిం చుకోవడం దుర్లభమ ని, పూజారులు సైతం స్వామివారిని వెలవల గంపలో ఉంచే సమ యంలో కళ్ళకు, చెవులకు, వస్త్రాలు కట్టుకోవడం జరుగు తుందని గ్రామ పెద్దలు తెలిపారు. స్వామి వారిని నేరుగా చూడ డం అసవంభవం అని వారు తెలిపారు. శివరాత్రి మరుసటి రోజు తెల్లవారుజా మున పరుషమా నులలో గద్దే పై కొలు వయ్యే స్వామి వారిని సాయంకాలం కమ్మవా రిపల్లికి చేర్చడం జరుగుతుందని గ్రామ స్తులు తెలిపారు. భక్తులు బియ్యం, బేడలు వంటి వాటిని వృక్కులుగా తీర్చుకోవడం. రైతన్నలు తమ ఎద్దులు, ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లకు ప్రత్యేకంగా అలంక రించి స్వామివారి చుట్టూ ప్రదక్షణలు చేసి తమ భక్తుని చాటుకుం టారని గ్రామస్తులు తెలిపారు. ఈ సంద ర్భంగా పరుషమానులలో నిర్వహించే జాతరకు వేలాదిమందిగా తరలిరావడంతో ఈ జాతర ప్రత్యేకతను నిలుపుకొంటుంది అన్నారు. జాతరకు వచ్చిన భక్తుల సౌక ర్యార్థం దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వసతు లు, అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు. మండల ఎంపీపీ ఆది నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 6301107116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కుందుర్పి, శెట్టూరు, రాయదుర్గం

## హర హర మహాదేవ..

# నేత్రపర్వం జరుట్ల రామలింగేశ్వర స్వామి రథోత్సవం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** దక్షిణ కాశీగా పేరొందిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ పరిసర ప్రాంతాలు స్వామి రథోత్సవాన్ని పురస్కరించుకొని హరోం హర.. శంభో శంకర... హర హర మహాదేవ అన్న ఓంకార నాదంతో మార్మోగాయి. శనివారం నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూర్ మండలం జరుట్ల రాంపురంలో రామలింగేశ్వర స్వామి రథోత్సవం వేలాదిగా తరలివచ్చిన భక్తజన జన సందోహం నడుము వైభవంగా నిర్వహించారు. సమూహ ఆలయ కార్యనిర్వహణ అధికారి అంగదాల కృష్ణయ్య పర్యవేక్షణలో అర్చకులు వేకువ జామునే లింగ రూపంలో ఉన్న రామలింగేశ్వరునికి విశిష్ట పూజలు జరిపారు. మహా శివునికి రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, బిల్వపత్ర అలంకరణ వంటి విశేష పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో కొలువుదీరిన రామలింగేశ్వరుని దర్శనార్థం భక్తాదులు పెద్ద ఎత్తున పోటెత్తారు. ఉత్సవాల్లో భాగంగా రామలింగేశ్వరునికి అభిషేకా ర్చనలు, రథ సంప్రోక్షణ, కలశ స్థాపన, హెూమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం నిర్దేశిత సమయం 4.35 నిమిషాలకు స్వామివారిని వేదమం త్రోక్షరణల నడుమ బాజా భజంత్రీలతో ఊరేగింపుగా తీసుకొచ్చి మహారథంపై కొలువు తీర్చారు. అనంతరం భక్తజన సందోహం నడుమ మహా రథాన్ని ఆలయ పురవీధుల వెంబడి లాగి తిరిగి యధా స్థానానికి చేర్చారు. మహాశివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శు క్రవారం రాత్రి జరిగిన పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించేందుకు నియోజకవర్గ నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.





## శంఖారావం సభను

# విజయవంతం చేయండి

**– కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు పిలుపు**

**– నేడు కళ్యాణదుర్గంలో శంఖారావం కార్యక్రమం**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శంఖారావం సభను విజయవంతం చేయండి అని కళ్యాణదుర్గం జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం ఆయన తన నివాసంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. నారా లోకేష్ యువగలం పాదయాత్ర రాష్ట్ర చరిత్రలో ప్రత్యేకమైనదని అన్నారు. అదే స్ఫూర్తితో రాష్ట్రంలోని ప్రతి కుటుంబాన్ని ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు గురించి వివరించేందుకు నిర్వహిస్తున్న శంఖారావం కార్యక్రమాన్ని అత్యంత విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఆయన చేస్తున్న కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించిన వాటిని అధిగమించి ప్రజా మద్దతుతో ప్రజల కోసం పోరాడుతున్న నాయకుడు లోకేష్ అని కొనియాడారు. ప్రజా వ్యతిరేక పాలనను చరమగీతం పాడేందుకు ఆయన ఎన్నికల శంఖారావాన్ని పూరించారన్నారు. కళ్యాణదుర్గం వేదికగా ఆదివారం నిర్వహించనున్న శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలను పిలుపునిచ్చారు. లోకేష్‌కు ఘన స్వాగతం పలికేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకున్నామని ఇందులో భాగస్వామ్యంగా ప్రతి కార్యకర్త నిలవాలని కోరా రు. శంఖారవం సభ అత్యంత విజయవంతంగా కొనసాగేందుకు కార్యకర్తలే ప్రధాన కారకులని ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.





## వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ చేసే

# గోదామును ప్రారంభించిన ఎమ్మెల్యే

**నల్లమాడ, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పాతబత్తలపల్లి గ్రామ సచివాలయం పరిధిలోని పుల్లగూరపల్లి వద్ద శనివారం నూతనంగా నిర్మించిన వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ చేసే గోదామును ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే రాక సందర్భంగా సింగిల్ విండో అధ్యక్షులు ఎ. గంగిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రైతు పక్షపాతి అని, రైతులు పండించిన నిల్వ చేసేకొనేందుకు సచివాలయాల పరిదిలో గోదాములు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు కావాల్సిన మందులు, విత్తనాలు స్థానంగా నిల్వ ఉంచడం కోసం గోదాములను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఈఓ కేశవులు, గ్రామ నాయకులు నరసింహులు , షరీఫ్, అధికారులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# నేడు ముస్లింల సమావేశం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఉదయం 10 గంటలకు ముస్లింల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ముస్లింల ఓటర్ ఐడి జాగరణ కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు. జమాతే ఉలేమాయే హింద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ముస్లింలు పెద్ద ఎత్తున హాజరవ్వాలని కోరారు.

# రూ. కోట్ల విలువైన స్థలం..
# పేదలకు ధారాదత్తం
## హెచ్. ఫయాజ్‌బాష దాతృత్వం























### అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా

# మహిళలకు ఫిట్నెస్ రన్-2024 నిర్వహణ

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం,నెహ్రూ యువ కేంద్ర అనంతపురం , ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా నారీశక్తి రన్- 2024 ను నిర్వహించడం జరిగింది. స్థానిక సింగనమల మండలం లోలూరు గ్రామం నందు నారీశెట్టి రన్ -2024 కార్యక్రమంలో ఎస్సార్ ఎడ్యుకేషన్ కార్యదర్శి కె.శివ ,కె .మల్లికార్జున ,అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ సుంకర రమేష్, కోఆర్డినేటర్ రవి పాల్గొని మాట్లాడుతూ మహిళ ఆరోగ్యంగా , శారీరకంగా ఉంటే దేశం అన్ని రంగాలలో ముందుకు వెళుతుంది అని పేర్కొన్నారు. ఒక మహిళ తలుచుకుంటే దేన్నయినా సాధించే సత్తా



ఒక మహిళలకే సాధ్యం అని పేర్కొన్నారు. అలాగే మహిళలకు ఫిట్నెస్ రన్ నిర్వహించి గెలుపొందిన యువతులకు భారత ప్రభుత్వం చే ఫిట్నెస్ రన్ యొక్క టీ షర్ట్ , టోపీ , చేతి బాడ్జ్, జ్ఞాపిక, ప్రశంసా పత్రం బహూకరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత బిసాతి భరత్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత అనంతపురం అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ సుంకర రమేష్ ప్రగతి పదం అసోసియేషన్ కార్యదర్శి వై. పవన్ , సోషల్ సోల్జర్స్ సభ్యులు గణేష్, దినేష్ ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యురాలు స్వప్న , మహిళలు పాల్గొన్నారు.

# ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ నోటిఫికేషన్ విడుదల

**– ఉమ్మడి జిల్లా అభ్యర్థులు ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ నోటిఫికేషన్ ని సద్వినియోగం చేసుకోవాలి – జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్న అర్హులైన అభ్యర్థులు www.joinindianarmy.nic.inలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుకు 22.03.2024 చివరితేది అని తెలిపారు. ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ నోటిఫికేషన్ విడుదల అనంతరం మూడు దశల్లో రిక్రూట్మెంట్ ని నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో 1. ఆన్లైన్ కంప్యూటర్ ఆధారిత రాత పరీక్ష (ఆన్లైన్ సీఈఈ), 2. రిక్రూట్మెంట్ ర్యాలీ, 3. ఇంటర్వ్యూ



నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి జిల్లా అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఇతర వివరాల కోసం 08554-241146 అనే నంబర్ కు సంప్రదించాలన్నారు. ఆన్లైన్ CEE కోసం హెల్ప్ డెస్క్, ఆన్లైన్ %జజుజు%కి సంబంధించిన అన్ని ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి హెల్ప్డెస్క్ ప్రభావవంతంగా ఉంటుందని, అభ్యర్థులు హెల్ప్డెస్క్ ఇ-మెయిల్ ఐడిని సంప్రదించవచ్చున్నారు. ONLINECEEHELPDESK@GMAIL.COM , హెల్ప్డెస్క్ నంబర్ 022-69567250 ని సంప్రదించవచ్చు. హెల్ప్డెస్క్ సోమవారం నుండి శుక్రవారం వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పని చేస్తుందన్నారు.



# మంత్రి, ఎంపీలను కలిసిన బసిరెడ్డి

నల్లచెరువు, మేజర్ న్యూస్ : ఉమ్మడి జిల్లా పర్య టనలో భాగంగా అనం తపురం విచ్చేసిన మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, ఎంపి మిథున్ రెడ్డి లను నల్లచెరువు జట్పిటిసి బశిరెడ్డి అనితా విశ్వ నాథ్ రెడ్డి మర్యాద పూర్వకంగా పార్టీ కార్యాలయంలో కలిశారు. మండల పార్టీ విషయాలు పై అరాతీశారు. కొద్దీ సేపు రాజకీయ చర్చలు జరిపారు. పార్టీ విజయంకు కృషి చేయాలని తెలి పార న్నారు. మంత్రి, ఎంపీ లను కలిసిన వారిలో పాలఎకరి డైరెక్టర్ దశరథ నాయుడు, సీనియర్ నాయకులు కల్లి పల్లి శ్రీనివాసులు, జే.సి.యస్ కన్వీనర్ సమిఉల్లా, హను మంతు రెడ్డి, శేఖర్ రెడ్డి, రామంజి, తదిత రులు పాల్గొన్నారు.

# టిడిపి, జనసేన, బిజెపి కూటమిని ఆశీర్వదించండి

**– మహిళలతో మాటామంతిలో పెండ్యాల శ్రీలత**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: వచ్చే ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వా న్ని ఇంటికి సాగనంపి టిడిపి, జనసేన ,బిజెపి కూటమిని ఆశీర్వదిం చాలని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం ఆమె మహిళల తో మాటామంతి కార్యక్రమంలో భాగంగా 48వ రోజు అనంతపురం అర్బన్ నియోజకవర్గం లోని 42వ డివిజన్ లో పర్యటించి మహిళలతో మమేకమై డివిజన్ సమస్యలు తెలుసుకు న్నారు. .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ అవినీతి అక్రమ పాలన అంతమయ్యేందుకు రోజులు దగ్గర పడ్డాయని జగన్ పాలనపై అన్ని వర్గాలు విసిగి పోయాయని ప్రజలు ఈ విషయాలన్నీ గమనించి జనసేన టీడీపీ బీజేపీ పార్టీలను ఆశీర్వదించాలని రాష్టానికి అభివృద్ధి పథం వైపు నడిపించే బాధ్యత బిజెపి కేంద్ర ప్రభుత్వ సహకారంతో జనసేన తెలుగుదేశం పార్టీలు బాధ్యత తీసుకుంటాయని అంటూ మేనిఫెస్టోలోని ప్రధానమైన విషయాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో వీర మహిళలు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.